నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 3 | మార్చి | 2025 | పేజీలు : 15





శ్వేతార్కలో నేడు పుత్ర గణపతి వ్రతం



2 లో




# ఎమ్మెల్సీ ఎన్నికల రిజల్ట్‌పై ఉత్కంఠ

- ఎవరి ధీమా వారిదే
- అంచనాలు వేసుకుంటున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు
- గెలుపోటములు నిర్ణయించేది ద్వితీయ ప్రాధాన్యత ఓట్లే
- నేడు ఓట్ల లెక్కింపు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 02, మేజర్ న్యూస్ సూర్య : అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేయగా ఈ నెల3 (నేడు) ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు జిల్లాలు, మండలాల వారీగా తమ సంఘాల సభ్యులు, తమ మద్దతుదారులు ఓట్లు వేసిన తీరు , పోలింగ్ సరళిని బట్టి గెలుపు తమదంటే తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లతో కోటా సాధ్యం

మిగతా 2లో..

---

## పొంగిలేటికి అమెరికా పర్యటనలో ఆతిథ్యం ఇచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి




4 లో

## గూడుకు నోచని గుడిసె బతుకులు



- 50 ఏళ్లు గడిచిన ఎదురుచూపులు పడిగాపులేనా?
- గూడు లేని నిరుపేదల గోడు తీరేది ఎన్నడు?
- గత ప్రభుత్వాల నిర్లక్ష్య నీలి నీడల మధ్య, మసకబారి పోయిన మట్టి బతుకులు
- కాంగ్రెస్ పాలనలోనైనా కల సహకారం అవుతదేమో అని ఆశలు

2 లో



## స్ప్రింగ్ స్ప్రీ 25 జోష్



7 లో

# ఎమ్మెల్సీ ఎన్నికల రిజల్ట్ పై ఉత్కంఠ

మొదటి పేజీ తరువాయి..

కాదని ద్వితీయ ప్రాధాన్యత ఓట్లే గెలుపును నిర్ణయిస్తాయనే వ్యాఖ్యలు ఉపాధ్యాయులు వ్యక్తం చేస్తున్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లు ఆయా సంఘాలు, పార్టీలు బలపరిచిన అభ్యర్థులకే పడతాయ ని చెబుతున్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లను ప్రధాన అభ్యర్థులు కొద్ది పాటి తేడాలతో పంచు కునే అవకాశమే ఎక్కువగా ఉంటుందని రెండో ప్రాధా న్యత ఓట్లే గెలుపో టములను నిర్ణయిస్తాయనే వ్యాఖ్యలు ఉపాధ్యాయులు వ్యక్తం చేస్తున్నారు.

## ఎవరి ధీమా వారిదే...

అంచనాలు వేసుకుంటున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు తామంటే... తామే గెలు స్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. బరిలో 19 మంది అభ్యర్థులు పోటీ లో ఉన్నా ఐదుగురి మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు అంచనా వేస్తున్నాయి. అయితే హోరా హోరీగా సాగిన ఈ ఎన్నికలో మొదటి ప్రాధాన్య ఓట్లతో కోటా ఓటు సాధ్యం కాదని , ద్వితీయ ప్రాధాన్యత ఓట్లే గెలుపును నిర్ణయిస్తాయనే వ్యాఖ్యలు ఉపాధ్యయులు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో ఒక్కో జిల్లాల్లో ఒక్కో అభ్యర్థి తమకు అనుకూలంగా ఉంటుందని అంచనాలు వేసుకుంటున్నారు. వరంగల్ జిల్లా లో తమకు మొదటి ప్రాధాన్యత ఓట్లు అధికంగా వస్తాయని పీఆర్టియూ, బిజేపి , టీచర్స్ జేఏసి అభ్యర్థులతో పాటు వారి అనుచరులు చెబుతుండగా, ఖమ్మం జిల్లాలో తమ అభ్యర్థికి అత్యధిక ఓట్లు వస్తాయని యూటిఎఫ్ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాల లు, ఇంటర్ , డిగ్రి కాలేజిల ఉపాధ్యాయ ఓట్ల లో తమకే గణనీయంగా వచ్చాయని ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు.



## ఉప రాష్ట్రపతి కి స్వాగతం

## తెలియజేసిన ఎంపీ రవిచంద్ర

వరంగల్ , మార్చి2 మేజర్ న్యూస్(సూర్య): ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ కు శంషాబాద్ విమానాశ్రయంలో ఎంపి వద్దిరాజు రవిచంద్ర ఆదివారం మధ్యాహ్నం ఘన స్వాగతం పలికారు.సంగారెడ్డి జిల్లా కందిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)లో జరిగే కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ తన ధర్మపత్ని డాక్టర్ సుధేష్ ధనఖర్ తో కలిసి ఢిల్లీ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోగా ఎంపీ రవిచంద్ర పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించి వారికి హృదయపూర్వక స్వాగతం చెప్పారు.

## గామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## పేదలకు నిత్యావసర సరుకులు పంపిణి

### ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్




వరంగల్ ప్రతినిధి మార్చి2 మేజర్ న్యూస్(సూర్య) : వరంగల్ నగరంలో గామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసర సరుకులను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ పంపిణి చేశారు.అదివారంవరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 34వ డివిజన్ పరిధిలో డివిజన్ బిజెపి మహిళా అధ్యక్షురాలు జారతి దేవక్క ఆధ్వర్యంలో గామ ఫౌండేషన్ వారి సహకారంతో వందమంది పేదవారికి నిత్యావసర సరుకులను బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్,శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా పేదవారికి ఆకలి తీర్చేదిశగా గామ ఫౌండేషన్ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు పేదవారి కోసం సామజిక బాధ్యతగా తోచినంత సహాయం అందిస్తే మరింత మందికి సహాయం అందించాలని అవకాశం ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా గామ ఫౌండేషన్ వారికి జారతి దేవక్క ను అభినందించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఓబిసి మోర్చా అధ్యక్షులు బోడకుంట్ల శివశంకర్ శక్తికేంద్ర ఇంచార్జ్ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## శ్వేతార్కలో నేడు పుత్ర గణపతి వ్రతం

కాజీపేట మార్చి మేజర్ న్యూస్ (సూర్య) స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు శాంత చవితిని పురస్కరించుకొని దేవాలయంలో పుత్ర గణపతి వ్రతాన్ని నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణలో మొట్టమొదటిగా మన దేవాలయం లోని ప్రారంభించినటువంటి పుత్ర గణపతి వ్రతం నేడు మన దేవాలయంలో నిర్వహించడం జరుగుతుంది. పుత్ర సంతానం కొరకు మరియు పుత్రుడు యొక్క క్షేమం కోసం సంతాన అభివృద్ధి కొరకు పిల్లలు యొక్క కీడు తినడం కోసం ఈ యొక్క పూజ చేయడం జరుగుతుంది ప్రతి తల్లి చేయవలసినటువంటి పూజా కార్యక్రమం కావున, ప్రతి ఒక్కరూ ఈయొక్క పూజా కార్యక్రమంలో పాల్గొనాలని దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర్ల శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పూజ చేయించుకోవలసిన భక్తులు వివరాలకు దేవాలయ సమాచార కేంద్రం లేదా 9347080055 నంబర్ లో సంప్రదించగలరు అని వారన్నారు.



# గూడుకు నోచని గుడిసె బతుకులు

### 50 ఏళ్లు గడిచిన ఎదురుచూపులు పడిగాపులేనా?

### గూడు లేని నిరుపేదల గోడు తీరేది ఎన్నడు?

### గత ప్రభుత్వాల నిర్లక్ష్య నీలి నీడల మధ్య,

### మసకబారి పోయిన మట్టి బతుకులు

### కాంగ్రెస్ పాలనలోనైనా కల సహకారం అవుతదేమో అని ఆశలు

తొర్రూర్ మార్చి2 మేజర్ న్యూస్ (సూర్య) : డివిజన్ ప్రతినిధి పంతం సురేందర్ ప్రత్యేక కథనం గత 50 ఏళ్లుగా ఎదురుచూపులు పడిగాపులు కాస్తున్న, గూడు లేని నిరుపేదల గోడు పట్టించుకునేది ఎవరు,? మహబూ బాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో, అమ్మపురం వెళ్లే రహదారి పక్కన ముత్యాలమ్మ గుడి వద్ద, బెల్లి తెగకు చెందిన 10 కుటుంబాలు, గత యాభై ఏండ్ల క్రితం, మహారాష్ట్రలోని సోలాపూర్ నుండి వలస వచ్చి తొర్రూరు పట్టణ కేంద్రంలో, పరాయి వాళ్ళ భూముల్లో గుడిసెలు ఏర్పరచుకొని వారి దయాదాక్షిన్యాల పైన, ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వీరి వృత్తి కాగితాలు ప్లాస్టిక్ డబ్బాలు వేరుకుంటూ, మేకలను సాదుకుంటూ, కిరాణం దుకాణాలలో పనిచేస్తూ జీవితాన్ని వెల్లదీస్తున్నారు. ఈ కుటుంబాల్లో 30 మందికి పైగానే ఓటర్స్ గా ఉన్నారు. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో, అనేక పార్టీలకు ఓట్లు వేస్తూనే ఉన్నారు, అయినా వారిని పట్టించుకునే నాధుడు లేక, నిరాశ నిస్ప్రోలకు లోనై, దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.వీరికి సొంత గూడు నీడ కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం, గమనార్హం. వారి తాతల తండ్రుల నాటి నుండి కూడా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఎన్నడూ నోచుకోలేదు. కష్టాల కడలిలో కూరుకుపోయి కాలం వెళ్లదీస్తున్నారు, ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన వారి బతుకులు మాత్రం, మారకపోవడం ఓ విశేషం. వారి పిల్లలు కూడా కాగితాలు వేరుకుంటూ కటిక దరిద్రంలో జీవితాన్ని గడుపుతున్నారు. అన్నమో రామచంద్ర అంటూ హరిగోశ పడుతున్నారు, గత పాలకుల నిర్లక్ష్యమో లేక అధికారులు అలసత్వం తెలియదు కానీ, ఒక మనిషిని మనిషిగా గుర్తించకపోవడానికి, నిలువుటద్దం లాగా ఈ మస్కబారిన బతుకులే చిహ్నంగా కనిపిస్తున్నాయి. అనేక సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు ఒకవైపు సంక్షేమ పథకాల పేరుతో, సన్నాయి నొక్కులు నొక్కుతున్న, పేదల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా, వీరి బతుకు కనిపించడం హాస్యాస్పదంగా ఉంది. దీనికి కారణం పాలకులు ఎప్పుడు కూడా శాశ్వత పరిష్కారాలు వెతకకుండా, తాత్కాలిక ప్రయోజనాలకు ప్రజల్ని లోను చేసి, పబ్బం కడుపుకోవడమే దీనికి సాక్ష్యంగా కనిపిస్తుంది. విద్య వైద్యం ఉపాధి వంటి ప్రయోజనాలను పక్కన పెడుతూ, పేదల యొక్క సంక్షేమం, గాలిలో దీపం లాగా, మార్చి, కడుపేదుల బతుకుల్లో కన్నీళ్లకే తావు ఉండేటట్లు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్య నీలి నీడల క్రింద మస్కబారిన మట్టి బతుకులాగా,మిగిలిపోయారు. ఈ నూతన, ప్రభుత్వం అయినా వారి బతుకులకు బాసటగా నిలుస్తుందా లేదా వేసి చూడాల్సిందే?





# సైక్లింగ్ తో శారీరక దృఢత్వం పెంపొందుతుంది



## సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్

వెంకటాపూర్(రామప్ప) మార్చి 2 మేజర్ న్యూస్ సూర్య: సైక్లింగ్ తో శారీరక దృఢత్వం పెంపొందుతుందని సైక్లింగ్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ముఖ్యాతిథిగా హాజరై జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బాదంప్రవీణ్ మాట్లాడుతు హైదరాబాద్ లో సైక్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయని. అందులో భాగంగా ఆదివారం ములుగులో జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. జిల్లా నుంచి మొత్తం 50 మంది క్రీడాకారులు ఈ పోటిల్లో పాల్గొన్నారని అందులో రాష్ట్ర స్థాయి పోటీలకు 24 మంది క్రీడాకారులను ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటిల్లో పాల్గొనే క్రీడాకారులు ఎవరైనా ములుగు జిల్లా కు అవార్డు తీసుకొస్తే వారికి తన సొంత డబ్బులతో సైక్లిగ్ పోటీలో పాల్గొనే సైకిల్ బహుమతి గా ఇస్తానని ఈ సందర్భంగా బాదం ప్రవీణ్




అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైక్లింగ్ క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా కొనసాగుతున్న కాటమయ్య ఉత్సవాలు

### జల బిందలతో ఆలయానికి వెళ్తున్న గౌడ సోదరులు

గీసుగొండ మార్చ్ 2 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఎలుకుర్తి హవేలీ గ్రామంలో గౌడ సంఘం కులదైవం అయిన కంఠమామహేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు జలబిందలతో ఆలయానికి తరలివెళ్లారు.అనంతరం ఆలయం వద్ద హోమం పూజా కార్యక్రమంతో పాటు కృమాంబ దేవి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కుల సంఘం పెద్ద మనుషులు బోడిగె శోభన్ బాబు,బొడిగె సదానందం, భీమగాని రామచందర్, భీమగానీ యాదగిరి,గొసుగొండ జంగయ్య, భీమగాని రాజు, బండి రాజు కుల సంఘం,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ

### చింతలపల్లి మలహల్ రావు



మల్హార్, మార్చి 02 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం పెద్దతూండ్ల గ్రామంలోని ఎస్సి కాలనికి చెందిన నక్క దుర్గయ్య ఇటీవల అనారోగ్య కారణలతో మృతి చెందగ మృతుని కుటుంబాన్ని మాజీ ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు పరామర్శించి అధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇమాన్యుయల్ రాజ్



స్టేషన్ ఘనపూర్,మార్చి02,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని రాంపూర్ లోని వినాయక కన్వెన్షన్ హాలులో ఆదివారం జరిగిన కరుణపురం గ్రామానికి చెందిన నాగరాజు మోహన్ ముదిరాజ్ – ఆశ దంపతుల ప్రథమ పుత్రుడు మురళి కృష్ణ ముదిరాజ్ – వెన్నెల వివాహానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంఛార్జ్ సింగపురం ఇందిర కుమారుడు, జిల్లా యువనాయకుడు సింగపురం ఇమాన్యుయల్ రాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండలాల ముఖ్యనాయకులు, యువ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆడ బిడ్డ పెళ్లికి అండగా పద్మశాలి సంఘం

### పెళ్లి ఖర్చులకు 10 వేల ఆర్థిక సాయం అందజేత



కమలాపూర్ మార్చ్ 02 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ పద్మశాలి సంఘం ఆడ బిడ్డ పెళ్లికి అండగా నిలిచింది. కమలాపూర్ కు చెందిన చందనాల చిరంజీవి – కోమల దంపతుల కుమార్తె దీక్షిత వివాహానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచింది. ఆదివారం రోజున వివాహ వేడుకలకు హాజరైన పద్మశాలి కుల సంఘ పెద్దలు పోపా రాష్ట్ర అధ్యక్షులు సామంతుల శ్రీనివాస్ చేతుల మీదుగా పది వేల రూపాయల ఆర్థిక సాయం పెళ్లికూతురు తల్లిదండ్రులకు అందజేసి నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి, జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్,ఖిఖఊ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్, పద్మశాలి సంఘం నాయకులు వావిలాల మురళి, వెల్ది కుమార్,ఆడెపు శ్రీకాంత్, పులికంటి ప్రభాకర్, కనుకుంట్ల శ్రీనివాస్, ఆడెపు సురేష్, కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఘనంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు



టేకుమట్ల మార్చి02 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలుగూరి అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్ రెడ్డి జన్మదిన వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ హాజరై కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బండ శ్రీకాంత్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంకు లోకి రావడానికి క్రియాశీలక పాత్ర పోషించి పునాదిగా నిలిచిందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి భూపాలపల్లి నియోజక వర్గంలో గ్రామ గ్రామాన యువజన కాంగ్రెస్ బలోపేతానికి రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకెళ్తామని ఆయన తెలిపారు.అదే విధంగా నిరుద్యోగులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా విస్మరిస్తే ప్రజాప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోనే 50 వేలు పైచిలుకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఒక జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి నిరుద్యోగుల పక్షాన నిలిచిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం యువకులంతా యువజన కాంగ్రెస్ జెండా కింద పనిచేసి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండశ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, కోశాధికారి శాస్త్రాల కిరణ్, జిల్లా నాయకులు కత్తి సంపత్ తోట గట్టయ్య, కోరే చందు, సంగి రవి, గునిగంటి మహేందర్, సంపత్ రావు గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు, గజ్జి రమేష్, అమ్ము తిరుపతి బోణగిరి తిరుపతి, వంగ కుమారస్వామి, ప్రభాకర్, కుర్రే మల్లయ్య, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సహకారం




## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

హనుమకొండ, మార్చి 02, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం (నేడు) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కారణంగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. కావున జిల్లా ప్రజలు గమనించాలని ఆ ప్రకటనలో కలెక్టర్ కోరారు.

## పొంగిలేటికి అమెరికా పర్యటనలో ఆతిథ్యం ఇచ్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



తొర్రూర్ ,మార్చి 2 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల అమెరికా పర్యటనలో భాగంగా కాలిఫోర్నియాలో వెళ్లగా ఆదివారం పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అమెరికాలో ఉన్నారు. ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు, మంత్రి వారి నివాసానికి విచ్చేశారు. అక్కడ, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి , ఎమ్మెల్యే యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి దంపతులు మంత్రి కి ఆతిథ్యం ఇచ్చారు. అనంతరం రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసేవ ,ఆరోగ్య రంగంలో ఉన్న అవకాశాలు వంటి అంశాలపై చర్చించారు. ఇలాంటి సమావేశాలు రాష్ట్ర అభివృద్ధికి ప్రవాస భారతీయుల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.



### ఎయిర్ పోర్టుకు నిధుల మంజూరి సంతోషకరం

### మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు

శాయంపేట, మార్చి 2, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దానికి నిదర్శనంగా ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టుకు నిధులను మంజూరు చేయడమేనని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు అభివృద్ధికి నిధులను మంజూరు చేస్తూ అనుమతులను జారీ చేసిన సందర్భంగా మండల బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని దానికి నిదర్శనం ఈరోజు మామునూరు ఎయిర్ పోర్టు అభివృద్ధికి అనుమతులను జారీ చేస్తూ 450 కోట్ల రూపాయలను మంజూరు చేయడమే అన్నారు. వరంగల్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడం వలన జిల్లా అభివృద్ధికి చెందడానికి అవకాశం ఉందని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కూడా పెరుగుతాయని, ఉపాధి కల్పన పెరుగుతుందని, వ్యాపార అభివృద్ధికి కూడా జరుగుతుందని తెలిపారు.

దేశంలోని అన్ని రాష్ట్రాలకు అవసరాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయిస్తారని, అలాగే తెలంగాణ అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు. సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే నినాదంతో నే కేంద్ర ప్రభుత్వం ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, నాయకులు భూతం తిరుపతి, కోమటి రాజశేఖర్, కడారి చంద్రమౌళి, కన్నెబోయిన రమేష్, మూనుకుంట్ల చంద్రమౌళి, పున్నం సాంబయ్య, బత్తుల రాజేష్, పైడిమల్ల సుధాకర్, ఎర్ర తిరుపతిరెడ్డి, కొంగరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నివాళ్లు

పరకాల, మార్చి 02, మేజర్ న్యూస్ సూర్య, పరకాల పట్టణంలోని మాదారం కాలనీకి చెందిన సాగర్ ఆదివారం సాయంత్రం గుండు పోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి , ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి సాగర్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. వారి వెంట మచ్చ సుమన్, ఎండి అలీ, ఏకు బొబ్బలి, మడికొండ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగానికి ఎన్నికల వాగ్ధానాలను అమలు చేయడంలో కాంగ్రేస్ ప్రభుత్వం విఫలం

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్

నర్సంపేట, మార్చి 2, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో రైతాంగానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయడంలో కాంగ్రేస్ ప్రభుత్వం విఫలమవుతున్నదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్లు అన్నారు.స్థానిక రామవరం (లక్నేపల్లి) లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయలు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల రైతాంగంలో వ్యతిరేకత ప్రారంభమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదు. పంట రుణాలు అందరికీ పంపిణీ చేయలేదు. రిజర్వుబ్యాంకు ఆదేశాల ప్రకారం 18 శాతం ఇవ్వాల్సిన పంట రుణాలు 10 శాతం మాత్రమే ఇస్తున్నారు. రైతులు ప్రైవేట్ రుణాలపై ఆధారపడి అధిక వడ్డీలు చెల్లిస్తున్నారు. బ్యాంకులు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాలి. వానాకాలం పంటకు చెందిన రైతు భరోసాను ప్రభుత్వం ఎగవేసే ప్రయత్నం చేస్తున్నది. ధరణిలోని లోపాలను సరి చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ తెస్తున్న భూమాత ద్వారా రైతుల భూసమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలి అని అన్నారు ప్రకృతి వైపరీత్యాల వల్ల రాష్ట్రంలో ఏటా 6 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయి. ప్రభుత్వం రైతాంగానికి ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని రూపొందించాలి అని అన్నారు. క్వింటాల్ పత్తికి రూ.475, వరికి రూ.500, కందులుకు రూ.400, సోయాకు రూ.450, జొన్నలుకు రూ.400, మొక్కజొన్న రూ.330 బోనస్ ఇస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ప్రకటనను అమలు చేయాలి. దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని కోరారు. అన్ని పంటలకు బోనస్ అమలు చేయకపోవడంతో రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. మూసివేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను తెరవాలని అన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు,జిల్లాకమిటీ సభ్యులు కట్కూరి శ్రీనివాస రెడ్డి, ఎస్కే అన్వర్, పిండిరాములు, అక్కపెల్లి సుధాకర్, కె వీరాచారి లింగాల మల్లయ్య, ఉండ్రాతి వెంకన్న శివ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకలు

వరంగల్, మార్చి 02, మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆదివారం జయంతి వేడుకలు చేపట్టగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై మాజీ స్పీకర్





దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికిపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి , డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 02, మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై శ్రీపాదరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీపాదరావు కు నివాళ్లు అర్పించిన వారిలో అదనపు డీసీపీ రవితో పాటు ఏసీపీ లు, ఆర్.ఐలు, ఇన్స్ స్పెక్టర్లు ఆర్.ఎస్.ఐ, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.










# ఎల్.ఆర్.ఎస్ ను సద్వినియోగం చేసుకోండి

### 25 శాతం రాయితీ పొందండి

నర్సంపేట, మార్చి 2, మేజర్ న్యూస్ (సూర్య): పెపర్ మీద గీతలు చూసి కొనుగోలు చేసి ఇబ్బందులు పడుతున్న వారికి 25 శాతం రాయితీ తో ఎల్.ఆర్.ఎస కట్టుకోవడానికి మరో అవకాశం కల్పించింది తెలంగాణ ప్రభుత్వం. వెయ్యి రూపాయలు చెల్లించి ఎల్.ఆర్.ఎస్. కొరకు రిజిష్టర్ చేసుకున్న ప్లాట్లు యజమానులకు అనుమతిలేని లే అవుట్లలోని ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకొనుటకు తెలంగాణ ప్రభుత్వం మార్చి 31 వరకు ఈ సదవకాశాన్ని కల్పించింది. అనుమతి లేని లే అవుట్లలో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి, మిగతా కానీ వాటిని కూడా సబ్ రిజిష్టర్ వారి కార్యాలయము నందు రిజిస్ట్రేషన్ తో పాటు ఎల్.ఆర్.ఎస్. రుసుము కూడా చేల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని మార్చి 31వ తేది లోపల ఎల్.ఆర్.ఎస్. ఫీజు చెల్లించే వారికి 25 శాతం రాయితీ కూడా వస్తుందని, ఈ అవకాశం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ తెలియజేశారు.

## ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకలు



పరకాల, మార్చి 02, మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పరకాల ఆర్డీవో కార్యాలయంలో ఆదివారం జయంతి వేడుకలు చేపట్టగా పరకాల ఆర్డిఓ డాక్టర్ కె. నారాయణ హాజరై మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యాలయంలో కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి2,మేజర్ న్యూస్ (సూర్య ): మాజీ స్పీకర్ దుద్ధిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి,జిల్లా అధికారులు డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, ఫిషరీస్ వీరన్న, మైనారిటీ అధికారి శ్రీనివాస్, జిఎం ఇండస్ట్రీస్ సత్యనారాయణ రెడ్డి, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మదన్ గోపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ధర్మారావు

హసన్పర్తి, మార్చి 02, మేజర్ న్యూస్ (సూర్య): హసన్పర్తి మండల కేంద్రానికి చెందిన కనుకుంట్ల ప్రశాంత్ తల్లి కనుకుంట్ల భక్తవత్సల్య మృతి చెందారు. ఆదివారం మృతురాలి దశదిన కర్మలో మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ మారుతినేని ధర్మారావు మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని తెలిపారు. మార్తినేని ధర్మారావు వెంట మాజీ మార్కెట్ డైరెక్టర్ చెకిలం రాజేశ్వరరావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, కుంబర్కర్ సాయి, నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## డంపుయార్డు పనులు అడ్డుకున్న నిర్వాసితులు



మల్హర్, మార్చి 02 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని టిజి జెన్కో ఓసిపి బ్లాక్ 1 తవ్వకాల్లో భాగంగా శనివారం రాత్రి ఓసిపి పనులను తాడిచెర్ల లోని ఎస్సీ కాలనీకి చెందిన పలువురు భూ నిర్వాసితులు అడ్డుకున్నారు. డంపుయార్డు ఏర్పాటుకు భూమి చదును చేస్తున్న సమయంలో విషయం తెలుసుకున్న స్థానిక నిర్వాసితులు అక్కడికి చేరుకుని పనులు అడ్డుకున్నారు. దీంతో ఓసిపి అధికారులు పనులు విరమించి వెళ్లిపోయారు. ఓసిపి వల్ల దుమ్ము, ధూళి గ్రామంలో చేరి తినే ఆహారం, నీరు కలుషితం అవుతుందని తమ గృహాలు బీటలు వారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు సమాచారం ఇవ్వకుండా రాత్రి వేళల్లో డంపింగ్ యార్డు పనులు చేపట్టడం పట్ల భూ నిర్వాసితులు కొయ్యూరు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# మల్హర్‌లో ఘనంగా శ్రీపాద రావు జయంతి వేడుకలు



మల్హర్, మార్చి 02 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండల పరిధి లోని కొయ్యూరు గ్రామంలో ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీ పాదరావు 88వ జయంతి సందర్భంగా మల్హర్ మండల కొయ్యూరు లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య, పిఎసి ఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ దండు రమేష్ ల ఆధ్వర్యంలో శ్రీపాద రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాద రావు ఒకరని వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జరిచేయడం అభినందనీయమని తెలిపారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాదరావు అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారన్నారు. అలాంటి నాయకుని అకాల మరణం మంథని ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనను ముందుకు తీసుకువెళ్ళడానికి తన తనయుడు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొస్తున్నారని కొనియాడారు.తండ్రి ఆశయ సాధనలో అన్నకు తోడుగా శ్రీనుబాబు మంథని ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు. శ్రీపాద రావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి



ఉప ముఖ్యమంత్రి,మంత్రులకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఐత రాజిరెడ్డి, మాజీ జడ్పిటిసి ఐత కోమల, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి, కాటారం యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్, ఎస్టీ సెల్ జిల్లా ప్రదాన కార్యదర్శి లాకావత్ సవెందర్, పిఎసిఎస్ కో ఆప్షన్ కట్కం శ్రీనివాస్, కేసారపు చంద్రయ్య, బూడిద రాజసమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాద రావు 88వ జయంతి వేడుకలు

కాళేశ్వరం మార్చి 2 (మేజర్ న్యూస్ సూర్య): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత దుద్దిళ్ళ శ్రీ పాద రావు 88వ జయంతి సందర్భంగా ఆదివారం మహాదేవపూర్ మండలం కాలేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీపాద రావు స్టాచ్ వద్ద కేక్ కటింగ్ చేసి శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతరం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకరి రమ్య ,రాజబాబు దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాద రావు ఒకరని వారి సేవలను









గుర్తించి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,మహిళా కాంగ్రెస్ నాయకులు, శ్రీపాదరావు అభిమానులు పాల్గొన్నారు.



కెపాసిటర్ బ్యాంకుల ఏర్పాటు వల్ల

## విద్యుత్ నష్టాలు తగ్గుతాయి

### విద్యుత్ శాఖ డిఈఈ వై రాంబాబు



స్టేషన్ ఘనపూర్, మార్చి 02, మేజర్ న్యూస్ (సూర్య): జన గామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ ఉపకేం ద్రానికి చెందిన 11 కెవి తానేదార్ పల్లి ఫీడ్పు 600 కేవీఏఆర్ కెపాసి టర్ బ్యాంక్ను ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ శాఖ డిఈ ఈ వై.రాం బాబు ఆదివారం తెలిపారు. దీనికి 33 కెవి నమిలిగొండ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా అవుతోందన్నారు. ఈ ఉపకేంద్రంలోని 11 కెవి ఫీడర్లపై రెండు 600 కేవీఏఆర్ కేపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేయడం ద్వారా 33 కెవి వైపున ఉన్న లోడ్లో గణనీయమైన తగ్గుదల జరుగుతుందని పేర్కొన్నారు. ఇలా కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేయడం వలన విద్యుత్ నష్టాలు తగ్గి, వోల్టేజ్ స్థిరంగా ఉండేందుకు దోహదపడుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఈ శివకుమార్, లైన్ ఇన్స్పెక్టర్ పెద్ది రెడ్డి, లైన్మెన్ గబ్బెట సుధాకర్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

### పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి



రాయపర్తి, మార్చి 2(మేజర్ న్యూస్ సూర్య): ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. ఆదివా రం మండలంలోని ఏకే తండాలో బొడ్రాయి పండుగ, హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన, దుర్గమ్మ పండుగ వేడుకలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి ఆలయంలోని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ భక్తి నీ కలిగి ఉండాలనీ అన్నారు.గ్రామ దేవతలను ఆరాధించాలని అన్నారు గ్రామాలలో గుడులు ఉండడం వలన ఆధ్యాత్మిక భావాలు పెంపొం దుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,సరికొండా కృష్ణారెడ్డి,రెంటాల గోవర్ధన్ రెడ్డి,ఎండీ నయీమ్, కాంచన పెళ్లి వనజారాణి తౌడిశెట్టి రామారావు,సోమ్లా నాయక్, భద్రు నాయక్ ,చిర్ర మల్లయ్య, ఎల్లారెడ్డి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిళ్ల శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం



### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

టేకుమట్ల మార్చి 02 మేజర్ న్యూస్ సూర్య : దివంగత నేత దుద్దిల్ల శ్రీపాదరావు సేవలు చిరస్మరణ నియమని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో శాసనసభకు వన్నె తెచ్చిన మాజీ స్పీకర్, దివంగత నేత దుద్దిళ్ళ శ్రీపాదరావు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం శ్రీపాదరావు 88వ జయంతి సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ. శ్రీపాదరావు న్యాయవాది గా ప్రజలకు మంచి సేవలు అందించారని, ఆయన రాజకీయ ప్రస్థానంలో సర్పంచ్ గా రెండు సార్లు ఎన్నికై ఆ తర్వాత మహాదేవపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గుర్తుచేశారు.మొట్ట మొదటిసారి మంథని నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి మూడుసార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం ఓటమి చెందినప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

ఆయన మరణించినా ఇప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే అన్నారు. ప్రతీఒక్కరూ శ్రీపాదరావు ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త సంపత్ గౌడ్, తోట గట్టయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, సర్పంచుల పురం మాజీ మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్, రాఘవరెడ్డి పేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరే చందు, శ్రీనివాసరావు, దేవేందర్రావు, బోనగిరి తిరుపతి, కుర్రే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్ప్రింగ్ స్ప్రీ 25 జోష్



కాజీపేట, మార్చి 02, మేజర్ న్యూస్ సూర్య, నిట్ వరంగల్ నిర్వహిస్తున్న స్ప్రింగ్ స్ప్రీ 25 వేడుకలు ఆదివారం మూడవ రోజు కలర్ ఫుల్ గా సాగాయి. దేశ వ్యాప్త వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తమ సంస్కృతి సంప్రదాయాల ప్రదర్శనలతో పోటీ పడ్డారు. కళాత్మకత, బుద్ధిబలం పరీక్షలు, సంగీతం , నాటకం , ఫ్యాషన్, , వినోదంతో కూడిన అనుభూతిని ఆస్వాదించారు. సోలలో ఇన్ స్ట్రుమెంటల్స్ సంగీత క్లబ్ ఆధ్వర్యంలో తబలా, గిటార్, పియానో వంటి వాద్యాలతో సంగీత ప్రదర్శన నిర్వహించారు. సోలో ఐడల్ , స్ప్రింగ్ స్ప్రీ సిగ్నేచర్ ఈవెంట్ , సంగీత ప్రదర్శనల్లో పాటలు, ర్యాప్ పాటలతో శ్రోతలను ఆలరించారు. ప్రసిద్ధ గాయకుడు నిఖిల్ డిసౌజా తన అద్భుతమైన సంగీతంలో శ్రోతలను మైమరిపంచాడు. అనంతరం అల్లూర్ ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.







## ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

హనుమకొండ, మార్చి 02, మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్ గా అయన అందించిన సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్, పర్యాటక శాఖ ప్రమోషన్ ఆఫీసర్ సూర్య కిరణ్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య నిర్వహణ పనులను తనిఖీ చేసిన కమీషనర్

### అశోక జంక్షన్, పోలీసు హెడ్ క్వార్టర్ వద్ద సిబ్బంది హాజరు పరిశీలన

హనుమకొండ, మార్చి 02 ,మేజర్ న్యూస్ సూర్య: పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ .అశ్విని తానాజీ వాకడేఅన్నారు. నగర పరిధి లో కొనసాగుతున్న శానిటేషన్ నిర్వహణ పనులను బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే ఆదివారం ఉదయం 5 గం. ల ప్రాంతం లో హన్మకొండ ప్రాంతం లో ఆకస్మికంగా తనిఖీలు చేసి సిబ్బంది అటెండెన్స్ ను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. బల్దియా పరిధి లోని 3 వ డివిజన్ తో పాటు హన్మకొండ అశోక జంక్షన్, అంబేద్కర్ జంక్షన్ ప్రధాన రహదారి ప్రాంతం లో శానిటేషన్ తీరును పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ చెత్త తరలింపు చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ నిర్వహిస్తున్న లాగ్ బుక్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిని శుభ్రం చేసే స్వీపింగ్ మిషన్ ల సంబంధిత లాగ్ బుక్ పరిశీలించి ఎన్ని కిలోమీటరు లు శుభ్రం చేశారో డ్రైవర్ లను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు పారిశుధ్య సిబ్బంది వారికి కేటాయించిన పరిధి తో పాటు ఆరోగ్య పరిస్థితులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిషనర్ మార్గ నిర్దేశనం చేశారు. కార్యక్రమం లో ఏం హెచ్ ఓ డా.రాజేష్ శానిటరీ ఇన్స్పెక్టర్ లు అనిల్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.








# ఘనంగా కల్చరల్ ఫెస్ట్

### ఆకట్టుకున్న తెలంగాణ-కేరళ రాష్ట్రాల సాంస్కృతిక కార్యక్రమాలు

హనుమకొండ, మార్చి 02, మేజర్ న్యూస్ సూర్య: చారిత్రక వేయి స్తంభాల దేవాలయం ప్రాంగణంలో వరంగల్ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ- కేరళ రాష్ట్రాలకు సంబంధించిన కళారూపాల సంస్కృతిక ఉత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ నెహ్రూ యువ కేంద్ర, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందిం చడం కోసం , భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్





యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ఆదివారం చారిత్రక వేయి స్తంభాల గుడి ప్రాంగణంలో కేరళ మరియు తెలంగాణ జానపద సాంస్క ృతిక ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి స్పాన్సర్స్ గా కూరపాటి హాస్పిటల్స్, లయన్స్ ఇంటర్నేషనల్ 320, అభయ హాస్పిటల్స్, ముక్తి లేజర్ పైల్స్ క్లినిక్ వారు సహకారం అందించడం జరిగింది. కార్యక్రమంలో కేరళ రాష్ట్రానికి చెందిన కళా రూపాలైన కొల్కలి, ముటీపాటు, తిరువతిర, సాంప్రదాయ జానపద కళలను నృత్య రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కళారూపాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా తెలంగాణ సంస్క ృతికి ప్రతీకలైన బతుకమ్మ, బోనాల విశిష్టతను తెలియజేస్తూ యువతులు ప్రదర్శనలు ఇచ్చారు. జన్ను భరత్ , భాస్కర్ సారథ్యంలో ప్రదర్శించిన డప్పు కళారూపాలు, ఆరట్స్



అండ్ సైన్స్ కాలేజీ నుండి బతుకమ్మ, పింగిలి మహిళా డిగ్రీ కళాశాల నుండి బోనాలు పోతురాజు, వాగ్దేవి కాలేజీ హనుమకొండ అమ్మవారు ప్రదర్శన, కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల కోలాట ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మల్లారెడ్డి, కూరపాటి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కూరపాటి రమేష్, అభయ్ హాస్పిటల్ డాక్టర్ గౌతమ్, నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, వరంగల్ జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వసుధ, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ ల చేతుల మీదుగా కళాకారులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.



# కోతుల భీభత్సం భయాందోళనలో ప్రజలు

### శివ నగర్ లో పది రోజుల వ్యవధిలో ముగ్గురిపై దాడి

### కోతుల దాడి నుండి కాపాడాలని కోరుతున్న నగర ప్రజలు

వరంగల్ , మార్చి2 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ నగరంలో కోతుల భీభత్సంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నామని నగర ప్రజలు వాపోతున్నారు.నగరంలో కోతుల బెడద తీవ్రంగా పెరిగిపోయిందని,రోడ్లపై పోతున్న బాటసారులపై కోతులు దాడి చేస్తున్నాయి. మరికొందరు కోతులు దాడి చేయగా పరిగెత్తి కిందపడి గాయాల పాలవుతున్నారు. ఆదివారం 34 డివిజన్ శివనగర్ లో తన ఇంటి ముందర కోతులు ఉండగా పక్కనుండి ఇంట్లోకి వెళుతున్న క్రమంలో ఒక్కసారి కోతులు బాధితుల సత్యం పైకి రాగా భయపడిన సత్యం పరిగెత్తుతూ కింద పడడంతో చేతులకు కాళ్లకు గాయాలయ్యాయి.రోడ్డుపై పడిపోయిన సత్యం పై కోతులు దాడి చేస్తుండగా గమనించిన, కార్పొరేటర్ పిఏ బజ్జు అంజయ్య స్థానికులతో కలిసి రాళ్లతో కర్రలతో కోతులను భయపెట్టగా అవి పారిపోయాయి.గత 10 రోజులలో కోతులు ముగ్గురిపై దాడి చేశాయి. 34 డివిజన్ పారిశుద్ధ కార్మికురాలు గన్నారపు తేజమ్మ,పోలె పాక రాజులపై కోతులు దాడి చేశాయి.పారిశుద్ధ కార్మికురాలు తేజమ్మ తీవ్రంగా కోతుల దాడిలో గాయపడగా స్థానికులు, జవాన్ 108 ఫోన్ చేసి ఎంజి ఎంకు తరలించారు. కోతులు పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులపై, బాటసారులు చేతి సంచులతో వెళ్తుండగా వారిపై దాడి చేస్తున్నాయని స్థానికులు వెల్లడించారు. కోతులు ముక్కుమ్మడిగా ఇంట్లోకి చొరబడి నిత్యావసర వస్తువులు చిందరవందర చేస్తూ గృహస్తులను భయాం దోళనకు గురి చేస్తున్నాయని గృహిణిలు వెల్లడించారు.





బజ్జురీ అంజయ్య మాట్లాడుతూ శివనగర్ లో కోతుల బెడద తీవ్రంగా పెరిగిపోయిందని ముగ్గురే కాకుండా నగరం లోని ఉర్స్,కరీమాబాద్ ప్రాంతంలో కూడా కోతుల దాడులలో గాయపడుతున్నారని స్థానికులు తెలిపారు.తక్షణమే కోతులను బంధించి నగర ప్రజలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# ఒకే వివాహ వేడుకలో తాజా,మాజీ ఎమ్మెల్యేలు

నర్సంపేట, మార్చి 2, మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ లోని ఓ వివాహ వేడుకలో అరుదైన సంఘటన చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్ళపల్లి రవీందర్ రావు కూతురు వివాహ వేడుక దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించే క్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సైతం ఒకే సమయంలో రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. వేరు వేరు పార్టీలకు చెందిన అగ్ర నాయకులు ఒకే వేదికను పంచుకోవడం చర్చనీయాంశంగా మారింది. గడచిన కొన్నేళ్లుగా దొంతి మాధవ రెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి ఇలా ఒకే వేదికను కలిసి పంచుకున్న ఘటనలు ఎప్పుడూ చోటుచేసుకోలేకపోవడం తో నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది. వాస్తవానికి ఒక పార్టీకి చెందిన కార్యకర్తలు, నాయకుల ఫంక్షన్స్ లో ఆయా పార్టీల నేతలే ప్రధాన అట్రాక్షన్ గా నిలుస్తుంటారు. కార్యకర్తలకు అండగా ఉన్నామన్న భరోసాను కలిగిస్తారు. కాగా నర్సంపేట నియోజకవర్గంలో ఇరు పార్టీల అగ్ర నేతలు ఒకే



వేడుకలో ఎదురుపడటం తో అనుకూల, ప్రతికూల ముచ్చట్లు నడుస్తున్నాయి.

# బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం



### సింగపురం ఇమాన్యుయల్ రాజు

స్టేషన్ ఘనపూర్, మార్చి02,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో తాటికొండ ఎర్ర నర్సయ్య అనారోగ్య కారణాలతో ఆదివారం మృతి చెందారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంఛార్జ్ సింగపురం ఇందిర కుమారుడు,జిల్లా యువ నాయకుడు సింగపురం ఇమాన్యుయల్ రాజు ఎర్ర నర్సయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.బాధిత కుటుంబ సభ్యులను పరమార్శించి ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు సింగపురం దయాకర్,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య ,మాతంగి కుమార్ , మారపాక శేఖర్, సింగాపురం ప్రతీష్, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ కార్యదర్శి వడ్లూరి మౌనిక, మహిళ మండలాధ్యక్షురాలు అధ్య చింత జ్యోత్స్న, ఐలపాక భూషణం తదితరులు పాల్గొన్నారు.

# రాజీ పడితేనే రాజా మార్గం

### సీఐ క్రాంతి కుమార్



పరకాల రూరల్ మార్చి 2 మేజర్ న్యూస్ సూర్య: నడి కూడ మరియు పరకాల మండలాల పరిధిలో ఎలాంటి కేసులు ఉన్నా ఈనెల 8వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ లో పరిష్కరించుకునే అవకాశం ఉన్నందున రాజీ పడితేనే రాజా మార్గమని పరకాల సీఐ క్రాంతి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో చిన్న చిన్న వాటికి గొడవలతో కేసుల పాలై రాజీ పడకుండా కక్ష సాధింపులతో సాధించేది ఏమీ లేదు అని ప్రతి ఒక్కరూ మంచి మనసుతో ఆలోచించి రాజీ కుదుర్చుకొని కేసులు ఉపసంహరించుకోవాలని అన్నారు. యాక్సిడెంట్ కేసులు కొట్టుకున్న కేసులు చీటింగ్ కేసులు మరియు వివాహ బంధానికి సంబంధించిన కేసులు దొంగతనం కేసులు డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ డ్రింకింగ్ ఇతర ఎలాంటి కేసులు ఉన్నా అట్టి కేసులను ఉపసంహరించుకునేందుకు సాయి శక్తుల ప్రయత్నాలు చేసి రాజి కుదుర్చుకోవాలని రాజీ కుదుర్చుకున్న వారు సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుదారుడు నేరస్తుడు ఇద్దరు ఆధార్ కార్డులతో స్టేషన్ లో పోలీస్ వారిని సంప్రదించాలని రాజి పడినవారు 8వ తేదీ లోక్ అదాలత్ లో కేసు కొట్టి వేయడం జరుగుతుందని తెలియజేశారు ఈ సువర్ణ అవకాశం కక్ష సాధింపులతో కేసులు పెట్టుకున్న వారు ఉపసంహరించుకోవాలని వినియోగించుకోవాలని . సీఐ క్రాంతి కుమార్ తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట, మార్చి 2, మేజర్ న్యూస్ (సూర్య ):గురిజాల గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లి రవి,కోమల దంపతుల పుత్రుడు శ్రీకాంత్ సరితల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆకర్షిస్తున్న ఐదు అడుగుల పొట్లకాయ

గణపురం రూరల్ మార్చి 02 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నగరంపల్లి గ్రామంలో ఐదు అడుగుల పొట్లకాయ అందర్నీ ఆకర్షిస్తుంది. నగరంపల్లి గ్రామానికి చెందిన ముప్పిడి రవీందర్ రెడ్డి ఇంటి ఆవరణలో మొలచిన పొట్ల చెట్టుకు భారీగా ఐదడుగుల ఎత్తులో పొట్లకాయ పెరిగి అందర్నీ ఆకర్షిస్తుంది . దీంతో గ్రామం లోని ప్రజలు పొట్ట కాయను చూసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పొట్లకాయ భారీగా పెరగడంతో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పొట్లకాయను చూసేందుకు తరలివస్తున్నారు.



# అక్రమంగా తరలిస్తున్న మూగ జీవాలు పట్టివేత

## 65పశువులు రాంపూర్ గోశాలకు తరలింపు

## ఎస్ఐ తాజుద్దీన్

ఏటూరు నాగారం. మార్చి. 2.మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో అటవీ శాఖ కార్యాలయం చెక్ పోస్ట్ వద్ద ఆదివారం తెల్లవారు జామున ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి .ఐ పి ఎస్.ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా. చర్ల నుండి హైదరాబాద్ కు అక్రమంగా పశువులు తరలిస్తున్న






కంటైనర్. 2 వాహనాలను ఆపి తనిఖీ చేయగా ఎలాంటి రహదారి . కొనుగోలు అనుమతులు లేకుండా మూగ జీవాలు . పశువులు ఒకదానిపై ఒకటి కిక్కిరిసి కట్టివేసి మూగజీవాలకు ఆహారం (.మేత) తాగునీటి సౌకర్యం ఏమీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 65 పశువులను చిత్రహింసలకు గురిచేస్తూ తరలిస్తుండడంతో పట్టుకున్నారు. లారీ డ్రైవర్. క్లీనర్. ఎండి ఈసా.మారపాక రాజు .ఎండి అజిత్ అలీ ఖాన్.జియాముద్దీన్. లకావత్ బాలరాజు. సాంబశివుడు. 6 ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా. ఏటూర్ నాగారంకు చెందిన ఎండి ఈసా చర్ల ప్రాంతం చుట్టుపక్కల గ్రామాల వద్ద పశువులను కొనుగోలు చేసి. వాహనాలలో హైదరాబాద్ తరలించి అమ్మకాలు జరుపుతూ లాభాలు అర్జిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు .పశువులను వెటర్నరీ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి రాంపూర్ గోశాలకు గోశాలకు తరలించడం జరిగింది. అన్నారు . ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తే ఊరుకునేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారాస ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఆందోళన




రేగొండ,మార్చి 02,మేజర్ న్యూస్ (సూర్య):రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి,బోనస్ ప్రకటించాలని అలాగే ఎస్సారెస్పీ నీటిని కాలువల ద్వారా విడుదల చేసి రైతులను ఆదుకోవాలని భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆందోళన చేపట్టారు.మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి,భారాస పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు భారాస మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ధర్నా చేశారు.పంటలకు ఎస్సారెస్పీ కాలువలు ద్వారా నీరు అందక,రైతులు పంట కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక గోరికొత్తపల్లి మండలానికి చెందిన బండారి రవి అనే రైతు పురుగుల మందు తాగి మృతి చెందాడని,వారి కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందించి ఆదుకోవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్త శుద్ధితో అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో జిల్లా నాయకులు హింగే మహేందర్,సామల పాపిరెడ్డి, కోలేపాక బిక్షపతి,గంపల లింగన్న,దగ్గు వెంకటేశ్వర రావు,పంచగిరి కోటి,శ్రీపతి రవి,బండి రమేష్ గౌడ్,దాట్ల రాజేందర్,బిక్య నాయక్,గజ్జెల రామకృష్ణ,రొంటాల ప్రశాంత్,బొల్లారపు రాజు,గంగుల సుదర్శన్ రెడ్డి, మేకల మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ లో జాతీయ స్థాయికి ఏంపికైన జనగామ జిల్లా క్రీడాకారులు



స్టేషన్ ఘనపూర్, మార్చి02,మేజర్ న్యూస్(సూర్య): ఇటీవలహైదరాబాద్ లోని దోమలగూడలోని జిసిపిఈ కాలేజీలో జరిగిన షూటింగ్ బాల్ పోటిలలో పాల్గొనినల్గొండలో ఈ నెల 1 నుంచి4 వరకు జరిగే 4వ సౌత్ జోన్ జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు జనగామ జిల్లా నుండి 9 మంది క్రీడా కారులు ఏంపికైనట్లు జనగామ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.సబ్ జూనియర్ విభాగంలో సీహెచ్. అక్షయ,పి. వర్ష,సీహెచ్. భవాని, బి.ఇందు,వి. కార్తీక్ ఎంపికయ్యారని తెలిపారు. అదేవిధంగా జూనియర్ విభాగంలో హెచ్.వర్షిణి,జి.సాత్విక,కె.ప్రభాస్ లుసీనియర్ విభాగంలో అనిత,సీహెచ్. సాంబరాజ్ ఏంపికైనట్లు తెలిపారు.ఏమొయికమున వీరి ఎంపికల పట్ల జనగామ షూటింగ్ బాల్ అసోసియేషన్ భాద్యులు చైర్మన్ ఇనుగాలా యుగేందర్ రెడ్డి అధ్యక్షుడు మంద రమేష్, ఉపాధ్యక్షుడు బొజ్జపల్లి సుభాష్, పురామని రజాక్ యాదవ్,భూక్యా సుధాకర్,పీఈటీలు లు సుధాకర్, రాజు, రమేష్,సఫర్, దిలీప్. అజయ్,రనదీప్, చందర్ లు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

### ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన

# మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

వర్ధన్నపేట. మార్చి 02(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రములో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ మామూనూర్ ఎయిర్పోర్ట్ మంజూరు అనేది స్థానిక ఎమ్మెల్యే కె.అర్.నాగరాజు పట్టుదల,కృషి ఫలితముతో విమానాశ్రయం మంజూరు కావడం జరిగిందని ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య తెలిపారు.వర్ధన్నపేట



నియోజకవర్గం పరిధిలోని మామూనూరు వద్ద వరంగల్ ఎయిర్పోర్ట్ మంజూరు కావడం ఎంతో సంతోషంగా ఉందని ముఖ్యంగా వర్ధన్నపేట నియోజక వర్గ ప్రజలు ఆనంద ఉత్సవాలతో ఉన్నారన్నారు వరంగల్ విమానాశ్రయం మంజూరు కావటానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి స్థానిక ఎమ్మెల్యే కె.అర్.నాగరాజు కు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల తరుపున కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

## మట్టి లోట్ల స్థానంలో ప్లాస్టిక్ బాటిల్స్

### తాడిచెట్టు ఎక్కిన ప్లాస్టిక్ బాటిల్స్

గణపురం రూరల్ మార్చి 02 మేజర్ న్యూస్ సూర్య: కాలం మారింది అనడానికి ఇదే నిదర్శనం తాడి చెట్లకు మట్టి లొట్లు పెట్టే గౌడ సోదరులు పరిస్థితుల ప్రభావంతో తాటి చెట్లు గొల్లకు ప్లాస్టిక్ బాటిల్లను అమరుస్తున్నారు. మండలంలోని ధర్మరావుపేట గ్రామ పరిధిలో తాడిచెట్లకు గీత కార్మిక సోదరులు మట్టి లొట్ల స్థానంలో ప్లాస్టిక్ బాటిల్లను ఏర్పాటు చేశారు. తాడిచెట్ల గోళ్ళకు ఏర్పాటుచేసిన ప్లాస్టిక్ బాటిల్లు అందరినీ ఆకర్షిస్తున్నాయి.



## మృతుల కుటుంబాలకు పరామర్శ



ఇనుగుర్తి, మార్చి 02, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీరవెల్లి సుధాకర్ రెడ్డి మరియు లక్ష్మీపురం గ్రామానికి చెందిన దాసరి లక్ష్మీనర్సు అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్,డీసీసీ అధ్యక్షులు జాన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి బాధితుల స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహాలపై పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతుల కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని వారి కుటుంబాలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు, గ్రామ నాయకులు,మాజీ ప్రజ ప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గద్దల నర్సమ్మ కుటుంబానికి యం.వి . ఫౌండేషన్ సభ్యుల ఆర్థిక సహాయం



పాలకుర్తి మార్చ్ 02 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి చెందిన, ఎం వి ఫౌండేషన్ సభ్యుడు గద్దల వెంకన్న మాతృమూర్తి గద్దల నర్సమ్మ దశదిన కార్యక్రమానికి యం.వి . ఫౌండేషన్ సభ్యులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించి, ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సభ్యులు ఎడవెల్లి సోము, గాదెపాక శ్రీనివాస్, గాదెపాక భాస్కర్, ఎండి రబియా, పెనుగొండ స్వరూప, గాడిపెల్లి వెంకన్న, సిహెచ్ శ్రీనివాస్, తోడేటి అంజనేయులు, అనపర్తి స్వరూప, శాంతయ్య, ఇల్లబెల్లి యాకయ్య, విజయ్ కుమార్, ఎడవెల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి మార్చ్ 02 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలోని శివం గార్డెన్ లో బమ్మెర గ్రామానికి చెందిన సిపిఎం జిల్లా నాయకులు సోమ సత్యం కుమారుడి వివాహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.సి.సి మాజీ చైర్మన్ దారావత్ మోహన్ గాంధీ నాయక్,బి.ఆర్.యస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పూస్కూరి శ్రీనివాస్ రావు,మాచర్ల ఎల్లయ్య,బి.ఆర్.యస్ బమ్మెర పార్టీ ప్రధాన కార్యదర్శి జోగు గోపీ, కీర్తి రాజ్ కమల్ మహేందర్ నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ చేయించి ఎకరానికి 50వేల నష్టపరిహారం అందించాలి



**సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి**

## ఎండిన పంట పొలాలను పరిశీలించిన సిపిఎం బృందం

పాలకుర్తి మార్చ్ 02 మేజర్ న్యూస్ (సూర్య)ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎంత మంది రైతులు నష్టపోయారని గుర్తించి ఎకరానికి 50వేల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో శేవ్వ సోమయ్య ఎండిన పంట పొలాలను సిపిఎం బృందం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సోమయ్య ఎకరం పొలం పండించడానికి సుమారు ఆరు బోర్లు వేసి నాలుగు లక్షల రూపాయలు అప్పు చేశానని చెప్పారని. రైతు పంట పండించడానికి ఎంతో తపన పడుతున్నారని ఈ విషయాన్ని బట్టి అర్థం అవుతుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు.దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాగా సేవ చేస్తున్నామని కల్లబొల్లి మాటలతో కాలం వెలదీస్తుందన్నారు. పాలకుర్తి లో ఉన్న రిజర్వాయర్ గత ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు ప్రారంభించిన నేడున్న ప్రభుత్వం పూర్తి చేయకపోవడంతో చెరువులు కుంటలు నింపకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వాలు రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని. రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. చెరువులు కుంటలు నింపుతూ రైతుల పంటలు ఎండిపోయేవి కాదన్నారు. రైతులు కోట్లాది రూపాయలు అప్పులు తెచ్చి అధిక వడ్డీలు కడుతున్నారని. జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా 40 శాతం పంట పొలాలు ఎండిపోయిన పరిస్థితి ఏర్పడిందని. మార్చి 15 నాటికి భూగర్భ జలాలు మరింత అడుగంటి పోయే ప్రమాదం ఉందని. దేవాదుల సామర్థ్యం పూర్తిస్థాయిలో వినియోగించుకోకపోవడం వల్ల రైతులకు శాపంగా మారింది అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం దేవాదుల నీరు అందించి రైతుల పంట పొలాలు ఎండిపోకుండా చూడాలని లేనియెడల రైతులను ఏకం చేసి సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు,మాసంపల్లి నాగయ్య,ఏదునూరి మదార్,కనుక చారి, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటయ్య దశదిన కర్మకు హాజరైన అంబటి మహేందర్ రెడ్డి,చిలువేరు సమ్మయ్య గౌడ్



**50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేత...**

కేసముద్రం,మార్చి 2, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మునిసిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామ క్రాస్ రోడ్డు వద్ద దైద వెంకటయ్య దశదినక ర్మకు డీసీసీ ఉపాధ్యక్షులు అంబడి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై ధైద వెంకటయ్య చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి అశోక్,చీకటి కిరణ్, కళాధర్,ప్రశాంత్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్, మాజీ వార్డు సభ్యులు గోపాల నరేందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గోపాల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి, ఓబీసీ సెల్ ప్రెసిడెంట్ శీలం మునిష్ గౌడ్,జి ఎం పి ఎస్ కేసముద్రం మండల ప్రధాన కార్యదర్శి తండ మహేష్, నర్ర అశోక్, వేముల శ్రీనివాస్,చారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల ఐలయ్య,ఇనగాల సుదీష్ రెడ్డి,పింగిలి నాగరాజు, మాలి మురళి,కొండా శ్రీను, కొండేటి దీపక్,లింగాల అరవింద్,రేసు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలి



**మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**

## మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డికి ఘన సన్మానం

## కల్వల గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మాందాటి వెంకట్ రెడ్డి

కేసముద్రం,మార్చి 2, మేజర్ న్యూస్ (సూర్య): ఐక్యంగా ఉండి అభివృద్ధి చెందాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం కల్వల గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ఐకమత్యమే మహాబలం అన్నారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా మాందాటి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గంట రామ్మోహన్ రెడ్డి, ఉపా ధ్యక్షులుగా మెండు జగన్ రెడ్డి, సహాయ కార్య దర్శిలుగా గుర్రం నరేందర్ రెడ్డి, కొప్పుల మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మెండు శ్రీనివాస్ రెడ్డి, వంటల అనిల్ రెడ్డి,గంట మహేందర్ రెడ్డి లను ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు గంట బాలకృష్ణారెడ్డి,కొమ్మాల యాకుబ్ రెడ్డి, ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి, గంట అశోక్ రెడ్డి, పెరటి జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి



పెద్దవంగర, మార్చి 3, (సూర్య న్యూస్)మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో ఇటీవల క్యాన్సర్ తో బాధపడుతూ మరణించిన తాటిపాముల శ్రీనివాస్(54) కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, భార్య పూలమ్మకు 25 కేజీల రైస్ ను జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్ ఆదేశాల మేరకు ఇచ్చిన నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామ్మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సహాయాన్ని అందించడం ఎంతో గొప్ప విషయమని, సంపాదనే ధ్యేయంగా పనిచేయకూడదని, సంపాదనలో కొంత భాగం సహాయం చేయడం నేర్చుకోవాలని అన్నారు. ఇంత సంపాదించామన్నదే ముఖ్యం కాదు ఎంత సహాయం చేశామన్నది ముఖ్యమని అన్నారు. ఆయనతోపాటు తెలంగాణ యూత్ అధ్యక్షులు తంగళ్ళపల్లి కిరణ్ చారి, మాజీ వార్డు సభ్యులు దంతాలపల్లి జనార్దన్, మద్దెల సురేష్, పల్లె కొమరమల్లు, గుమ్మడవెల్లి వెంకన్న, తదితరులు ఉన్నారు.

## బస్టాండ్ ఆవరణంలో ఫ్యాన్ల అందజేత



పాలకుర్తి మార్చ్ 02 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ లో మహత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకుడు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంట రవీందర్ సహకారంతో, పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి మరియు ఎస్ఐ లింగారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్లో ప్రయాణికులకు 5 ఫ్యాన్లని మరియు,ప్రయాణికులు కూర్చోవడానికి బెంచీలను బహుకరించారు. అదేవిధంగా స్థానిక బస్టాండ్లో రద్దీ ఎక్కువగా ఉన్నందున బస్టాండ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, దొంగతనాలు చైన్స్ స్నాచింగ్,, మహిళల పట్ల ఈవ్ టీజింగ్ జరగకుండా ఉండడానికి పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై లింగారెడ్డి ప్రోత్సలంతో గూడూరు గ్రామానికి చెందిన మావర్ల పుల్లయ్య మూడు సిసి కెమెరాలు అందించారు. అట్టి సీసీ కెమెరాలు ఎస్ఐ లింగారెడ్డి స్థానిక బస్టాండ్ లో అమర్చినారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రవెల్లి



పెద్దవంగర, మార్చి 03 (సూర్య న్యూస్) ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు. ఆదివారం పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన బొల్లు సాయిలు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులకు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కేశబోయిన కుమారస్వామి, బొల్లు ఊషయ్య, జీఎంపిఎస్ మండల అధ్యక్షుడు కేశబోయిన మల్లయ్య, సుభాష్ చంద్ర రాజు, బొల్లు సతీష్, శ్రీరామ్ నవీన్, బొల్లు కుమార్,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- డాక్టర్ వివేక్**

**- పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల**



మరిపెడ,మార్చి 02,మేజర్ న్యూస్(సూర్య):పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని డాక్టర్ వివేక్ అన్నారు. ఆదివారం మరిపెడ మండలం గుండెపూడి గ్రామం లో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని పూలమాల వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ చరిత్ర ఎక్కిన వీరుడు తెల్లోడి మీద తిరుగుబాటు చేసి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధులకు చరిత్రలో స్థానం దక్కడం సంతోష దగిన విషయం తెల్లోడు మన దేశంపై కన్నేయడం కంటే ముందు సామ్రాజ్యవాద కాంక్షతోనే దేశాన్ని మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న మొఘల్ పాలకుల అరాచకాలను భూస్వాములు దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ సంస్థ మరిపెడ మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు,ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, సిరోల్ మండల కోఆర్డినేటర్ విష్ణు,కురవి మండల కోఆర్డినేటర్ శివవర్మ నాయక్,సోమన్న,రవి,శంకర్, గ్రామ ఇంచార్జ్ ప్రవీణ్, పాపిరెడ్డి,కోట వెంకటరెడ్డి, మల్లారెడ్డి బాబు పులుసు మల్లేశం గ్రామస్తులు తదితర నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి జన్మదిన వేడుకలు





పరకాల రూరల్ మార్చి 2 మేజర్ న్యూస్ సూర్య: పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆశీస్సులతో పరకాల మండలంలో ప్రజల ఆదరాభిమానాలు పొందిన ప్రజానేత కాంగ్రెస్ పరకాల మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి స్వగృహం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. కట్కూరి దేవేందర్ రెడ్డి కి ఎమ్మెల్యే కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేసుకుని కట్కూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి స్రవంతి దేవేందర్ రెడ్డి దంపతులు శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కి పాదాభివందనాలు చేస్తూ ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు పట్టణ నాయకులు ముఖ్య నాయకులు సమన్వయ కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. .

# ఏడిఎంఎస్ పై అసత్య ప్రచారాలు మానుకోవాలి



**- 1500 షోరూమ్ లతో దూసుకుపోతున్న సంస్థ**

**- మరిపెడ డిస్ట్రిబ్యూటర్ రహీమోద్దీన్**

మరిపెడ,మార్చి02,మేజర్ న్యూస్(సూర్య):ఏడిఎంఎస్ సంస్థపై కావాలని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని,అలాంటి వారిని సహించేది లేదని ఏడిఎంఎస్ మరిపెడ డిస్ట్రిబ్యూటర్ స్టార్ ఏజెన్సీ రహీమోద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. కాలుష్యాన్ని నియంత్రిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ భారతదేశంలో 1500 షో రూములతో ఏడిఎంఎస్ సంస్థ మార్కెటింగ్ రంగంలో దూసుకెళ్తున్న తరుణంలో,కంపెనీ ఆర్థికంగా బలోపేతం అవుతున్న క్రమంలో మన సంస్థ ఎదుగుదలను ఓర్వలేని ఇతర ఎలక్ట్రిక్ బైక్ కంపెనీలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారు. ఏడిఎంఎస్ సంస్థ గవర్నమెంట్ అప్రూవల్ సంస్థ దీనిని ప్రతి ఒక్కరూ గమనించగలరు. ఈ సంస్థ సుమారు రూ. 500 కోట్ల టర్నోవర్ తో ఎలక్ట్రిక్ ఈ బైక్ ల రంగంలో దూసుకుపోతుంది. మన సంస్థకు 18 రకాల లైసెన్సులు ఉన్న ఏకైక కంపెనీ ఏడిఎంఎస్,ఎవరు అధైర్య పడొద్దు అని ఇలాంటి తప్పుడు వార్తలను తిప్పి కొట్టాలని మరిపెడ డిస్ట్రిబ్యూటర్ స్టార్ ఏజెన్సీ రహీమోద్దీన్ తెలియచేశారు.

# ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఎమ్మెల్యే



మరిపెడ,మార్చి 02,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో తారాంపురం హౌసింగ్ బోర్డ్ రహమానీయా మజ్జిద్ లో పవిత్ర రంజాన్ మాసం మొదటి ఉపవాస దీక్ష ఇఫ్తార్ విందు ను నన్నెసాబ్, గౌసియా బేగం మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్- కేకే బ్రదర్స్,కేకే ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ఖలీల్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు.ఈ ఇఫ్తార్ విందుకు కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంచంద్రు నాయక్ హాజరై మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్,జిల్లా నాయకులు అభినవ్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాంలాల్,మాజీ ఎంపిటిసి అంబరీష,రవీందర్ రెడ్డి, అశోక్,శ్రీపాల్ రెడ్డి, అఫ్జల్,మజ్జిద్ – ఏ – రహమానియా సదర్ సయ్యద్ సర్వర్ సాబ్,అఫ్సర్,బదిజ్జుమా,రజబ్ అలీ,ఉపాధ్యక్షులు,యాకుబ్ పాషా, సాజిద్,జహంగీర్,బాసిత్ ఖాన్,హాబీబ్ ద్దీన్,గుండగని వెంకన్న,ముస్లిం మత పెద్దలు,ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ‘జీవనజ్యోతి సహకార సంఘ సభ్యుల ఆర్థిక భరోసా..!



శాయంపేట, మర్చి 2,మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన నక్క ప్రశాంత్ గత కొందిరోజుల క్రితం ఆత్మకూర్ మండలంలోని గుండెప్పాడ్ గ్రామం సెల్ టవర్ వద్ద ద్విచక్ర వాహనం పై తన స్వగ్రామానికి వస్తుండగా డివైడర్ ని డీకొని ప్రమాదవశాత్తు ప్రశాంత్ అక్కడికక్కడే మరణించాడు. మృతుడు ప్రశాంత్ “జీవన జ్యోతి” పరస్పర సహకార సంఘ సభ్యుడు కావడం తో సంఘ సభ్యులు అందరూ కలిసి మృతుడి కుటుంబానికి ఆసరాగా 42వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. జీవనజ్యోతి పరస్పర సహాయ సహకార సంఘం, ఇతర సహాయక సహకార సంఘాలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జీవనజ్యోతి సహాయ సహకార సంఘ అధ్యక్షులు బుర్రి మహేందర్, ఉపాధ్యక్షులు గజ్జి మహేందర్, ప్రధాన కార్యదర్శి గజ్జి సురేందర్,కార్యదర్శి గజ్జి రమేష్, కోశాధికారి గుమ్మడి రమేష్, సంఘ సభ్యులు గజ్జి సమ్మయ్యా, గజ్జి శ్రీను, తుడుం భాస్కర్, గజ్జి రాజు (డిష్) అర్షం కిషన్, పోతుగంటి రమేష్, కత్తి మల్లయ్యా, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ల పల్లి లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




## చిన్ననాటి జ్ఞాపకాలు మరువలేనివి ..! పూర్వ విద్యార్థి రంపిసి శ్రీనివాస్

మొగుళ్ల పల్లి మార్చి 2 మేజర్ న్యూస్ (సూర్య ) విద్యార్థి దశలో విద్యా విధానాలు, అల్లరి చేష్టలు, స్నేహితులతో గొడవలు, చిన్ననాటి జ్ఞాపకాలు మరువలేని వి అని జడ్.పి.హెచ్.ఎస్ మొగుళ్ళపల్లి పాఠశాల పూర్వ విద్యార్థి రంపిస శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మొగుళ్ల పల్లి మండల కేంద్రంలో లోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో 2006-07 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఒకే చోట కలుసుకొని పూర్వ విద్యార్థుల సమ్మేళన%శీ% నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గురువులు చెప్పిన మాటలు విన్నట్లయితే విద్యార్థుల జీవితాలు బాగుపడతాయన్నారు. గురువుల దండించారని కోపగించుకుంటే బంగారు భవిష్యత్తు కోల్పోయేది విద్యార్థులు అన్నారు. స్నేహితులతో గడిపిన క్షణాలు మరువలేనివని, ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ద్వారా ఎక్కడెక్కడో వివిధ రంగాల్లో స్థిరపడ్డ స్నేహితులందరూ కలుసుకోవడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా గురువులతో ఉన్న సత్సంబంధాలను, స్నేహితులతో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ చారి, శనిగరపు భద్రయ్య మిగతా ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు మహేష్, టింకు, ప్రభాకర్, కిషోర్, సురేష్, అశోక్, స్వప్న, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో తొలి ఉప ముఖ్యమంత్రి రాజయ్య జన్మదిన వేడుకలు







ధర్మసాగర్ మార్చి 2 (మేజర్ న్యూస్)రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాడికొండ రాజయ్య జన్మదిన వేడుకలను ధర్మసాగర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ధర్మసాగర్ లో సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి, బొడ్డు ప్రభుదాస్, జుబేదాల్ మొహమ్మద్ ల నేతృత్వం లోఈవేడుకలను నిర్వహించారు.మండలోని కరుణాపురం, నారాయణగిరి, సాయి పేట, కృతంపల్లి తో పాటు వివిధ గ్రామాల్లోడాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకుని, పళ్ళు పంపిణీ చేసి రాజయ్య జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జోగు శేఖర్, మాజీ ఎంపిటిసిలు బొడ్డు శోభ, లక్క శీను, మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధికార ప్రతినిధులు హరీష్, జోజి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బాలరాజు, మధుకర్, ప్రతాప్, సోషల్ మీడియా ఇన్చార్జిలు చిరంజీవి,రంజిత్ తదితరులు ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## ఏ కన్వెన్షన్ నూతన శుభకార్యాల మండపాన్ని ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





కాజీపేట మార్చ్ 02 మేజర్ న్యూస్ (సూర్య) గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట మండలం 64వ డివిజన్ మడికొండ ధర్మసాగర్ రోడ్డులో గల ఏ కన్వెన్షన్ నూతన ఫంక్షన్ హాల్ ను ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యేను రాచర్ల శంకరయ్య కుటుంబ సభ్యులు, పురోహితుడు వేదమంత్రాలతో ఆహ్వానించడం జరిగింది. ఏ కన్వెన్షన్ కళ్యాణ మండపాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఫంక్షన్ హాల్ ను ప్రారంభించి కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు చేతుల మీదుగా పూజా కార్యక్రమాన్ని నిర్వహింపజేసిన ఏ కన్వెన్షన్ హాల్ ప్రొప్రైటర్ రాచర్ల శంకరయ్య మరియు ప్రోహితుల బృందం. తదనంతరం యాజమాన్యం వారు ఎమ్మెల్యే నాగరాజు ని శాలువాతో సత్కరించి చిరు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచర్ల శంకరయ్య, శివకుమార్, మల్లికార్జున్, అవినాష్, శ్యామల, అర్చన, స్థానిక కార్పొరేటర్ ఆవాల రాధికా రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, మెట్టుగుట్ట రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పైడిపాల రఘు చందర్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ నాయకుడు చెవ్వ శివ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు



కాజీపేట మార్చి 02 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చెవ్వ శివరామకృష్ణ జన్మదిన సందర్భంగా హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాసం, క్యాంపు కార్యాలయం నందు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీస్సులు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మానీ శేకర్ రావు, వర్ధన్నపేట మండలం మహిళా అధ్యక్షురాలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి, 56 డివిజన్ మహిళా అధ్యక్షురాలు శనిగరపు అనిత, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఫోటో జర్నలిస్ట్ కు రూ.10వేల ఆర్థికసహాయం అందజేసిన కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్...





మహబూబాబాద్ టౌన్, మార్చి 02, మేజర్ న్యూస్(సూర్య): ప్రముఖ దినపత్రిక ఫోటోజర్నలిస్ట్ రఘు ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడ్డారు. రెండు చేతులకు గాయాలు కావడంతో, సిమెంట్ పట్టిలు వేసారు..., ప్రస్తుతం ఆయన ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. మహబూబాబాద్ లోని రఘు ఇంటికి వెళ్ళి తనవంతు ఆర్థికసహాయంగా కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ రూ.10వేల చెక్ ను అందజేసారు.జర్నలిస్ట్ లకు ఇలాంటి సందర్భాల్లో దైర్యం ఉండేలా ప్రభుత్వం హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని సూచించారు. తమ సంస్థ తరుపున జర్నలిస్ట్ లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే దిశగా తాము ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

ఆపద సమయంలో జర్నలిస్ట్ లకు ఆర్థిక చేయూతనందిస్తూ, మానసికంగా దైర్యం చెబుతున్న కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్ కు టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ఈ.. సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ...కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మగాని మధు, సీనియర్ జర్నలిస్ట్ లు గాడిపల్లి యాదగిరి, గాడిపల్లి శేఖర్, పల్లె శ్రీనివాస్, కరుణాకర్, వెంకట్ తదితరులు ఉన్నారు.

# రూ.2.5 లక్షలు అప్పు తీసుకొని.. తిరిగి ఇవ్వడం లేదని ఆందోళన







## ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేసిన బాధిత కుటుంబం

భీమదేవరపల్లి, మార్చి 02(మేజర్ న్యూస్ సూర్య):అత్యవసరం ఉందని చెప్పి, తన వద్ద తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వడం లేదంటూ ఓ కుటుంబం మొత్తం అతని ఇంటి ముందు బైఠాయించారు. ఈ సంఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితుడు నోముల శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు అదే గ్రామానికి చెందిన బుర్ర సమ్మయ్య అనే వ్యక్తికి అత్యవసరం అంటే సుమారు రూ.2.5 లక్షలు ఇచ్చాడు. తిరిగి అడిగితే ఏం చేసుకుంటావో చేసుకో అని తిడుతున్నాడని వాపోయాడు. ఎన్నోసార్లు అడిగి విసిగిపోయిన శ్రీనివాస్, గత్యంతరం లేక తన కుటుంబంతో పాటు సమ్మయ్య ఇంటిముందు ఆదివారం బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చే వరకు కదిలేది లేదని, పురుగుల మందు డబ్బాతో ఇంటి ముందు కూర్చున్నాడు. మరో బాధితుడు తన వద్ద మాయమాటలు చెప్పి రూ.1.50 లక్షలు తీసుకొని ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు బాధిత కుటుంబంతో మాట్లాడి, న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# సొసైటీ ఎన్నికల కోసం కౌన్సిల్‌లో పోరాడుతా

**శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్**

హన్మకొండ,మార్చి2:-చేనేత సహకార సంఘాల ( సొసైటీ) ఎన్నికలను తక్షణమే నిర్వహించడానికి శాసన మండలిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసే విధంగా నిలదీయాలని వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వన్నాల శ్రీరాములు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ను కోరారు.ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్టు బోర్డు,వరంగల్ ఆధ్వర్యంలో పద్మశాలి కవులు, రచయితలు, కళాకారులు,ఉత్తములకు ఆత్మీయ సన్మానాలు చేశారు.హన్మకొండ హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ వన్నాల శ్రీరాములు సభాధ్యక్షులుగా వ్యవహరించగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.విశిష్ట అతిథిగా కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్,ప్రత్యేక ఆహ్వానితులగా వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ పూర్వ చైర్మన్ సాంబారి సమ్మారావు,హన్మకొండ జిల్లా ప్రజా పరిషత్ పూర్వ వైస్ చైర్మన్ గజ్జెళ్ళ శ్రీరాములు,బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్దన్లు హాజరయ్యారు.స్వాగతోపన్యాసం ట్రస్టు గౌరవ సలహాదారులు వేముల సదానందం నేత చేశారు.ఈ సందర్భంగా సభాధ్యక్షులు వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా చేనేత సహకార సంఘాల (సొసైటీ)ఎన్నికలు నిర్వహించని కారణంగా స్థానికంగా నాయకత్వం లేకుండా పోయిందని వన్నాల ఆవేదన వ్యక్తంచేశారు.చేనేత సహకార సంఘాలకు ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించకుండా పది సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేయడంతో సహకార సంఘాలు వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని వన్నాల ఆరోపించారు.చేతి వృత్తుల కార్మికులకు ఆర్థిక సాధికారత కల్పించేందుకు



మాజీ మంత్రి,ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ శ్రామిక కులాల కోసం సహకార వ్యవస్థను ప్రవేశపెట్టారని వన్నాల వివరించారు.ప్రతిష్ఠాత్మకమైన సహకార సంఘాల వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేయకుండా శ్రామిక కార్మికులకు అన్యాయం చేస్తోందని వన్నాల విమర్శించారు.కార్యక్రమ ముఖ్య అతిథి శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ శ్రామిక సామాజిక వర్గాలు చేనేత,గౌడ, మత్స్య సహకార సంఘాలకు ఎన్నికల నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ప్రకటన వచ్చే విధంగా త్వరలో జరుగనున్న శాసన మండలి సమావేశాలలో చర్చకు తీసుకు వస్తానని హామీ ఇచ్చారు.చేనేత జౌళి శాఖ సహకార సంఘాల ఫైళ్లను దులిపి ఎన్నికలకు సంసిద్ధం అయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసే వరకు తన పోరాటం ఆగదని బండా ప్రకాశ్ ముదిరాజ్ ఘంటా పథంగా చెప్పారు.పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన కవులు, రచయితలు, కళాకారులు,ఉత్తముల గురించి,వారి నేపథ్యం గురించి పుస్తకాల రూపంలో ముద్రించి భావితరాలకు అందించాలని బండా ప్రకాష్ ముదిరాజ్ అభిప్రాయపడ్డారు.ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వన్నాల శ్రీరాములు తన సామాజిక వర్గానికి చెందిన పేదల అభ్యున్నతి కోసం ఒకవైపు కృషి చేస్తూ మరోవైపు ప్రతి సంవత్సరం పద్మశాలి కవులు, రచయితలు , కళాకారులు,ఉత్తములను సన్మానించడం అభినందనీయమని బండా ప్రకాష్ ముదిరాజ్ కొనియాడారు.అనంతరం సామాజిక విశ్లేషకులు,కవి, రచయిత ఈగ రాజమౌళి,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొరండ్ల కిషన్,చైతన్య యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గుర్రపు దామోదర్,సామాజిక రాజకీయ విశ్లేషకులు,ప్రముఖ కవి ప్రొఫెసర్ రామ చంద్రమౌళి,ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ రుద్ర సాయి బాబా,సామాజిక రాజకీయ విశ్లేషకులు,అకుట్ పూర్వ అధ్యక్షులు ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ,ప్రముఖ రచయిత వలస సుధీర్ కుమార్,చేనేత కళాకారులు,కేంద్ర ప్రభుత్వం అవార్డు గ్రహీత పిట్ట రాములు,అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత చిప్ప వెంకటేశ్వర్లు.పేరిణి నృత్య కళాకారుడు గజ్జెల రంజిత్ కుమార్,లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు సాధించిన సనశ్రీ తదితరులను శాలువాలు కప్పి మెమోంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుసుమ సతీష్ కుమార్,పద్మశాలి ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కొడెం రవి ప్రకాష్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,పూర్వ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి,పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు వడ్నాల నరేందర్,ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి దాసరి ప్రేమ్ సాగర్,ట్రస్ట్ డైరెక్టరులు వెల్ది సాంబయ్య,వంగరి సూర్యనారాయణ,గజ్జెల్లి రవిందర్,చాంబర్ ఆఫ్ కామర్స్ ముఖ్య సలహాదారులు వెల్ది చక్రధర్,పోపా వరంగల్ జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్,పరకాల బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేముల సదారాణి,పద్మశాలి సంఘం నాయకులు బింగి శ్రీనివాస్,పాశిగంటి రాజేంద్రప్రసాద్,భైరి శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

# కష్టపడ్డ వారిని గుర్తించి నామినేట్ పదవి ఇవ్వండి






**-ఎమ్మెల్యే నాగరాజును కోరిన సీనియర్ నాయకుడు మహేష్**

**-మద్దతు తెలిపిన సీనియర్లు నాయకులు, మహిళలు**

వరంగల్ టౌన్ ,మార్చి 02, మేజర్ న్యూస్ సూర్య,నగరంలోని 14వ డివిజన్ ఎనుమాముల ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ ఆదివారం వర్దన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు. తాను 25 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు కృషి చేయడమే కాక పార్టీ ఆధ్వర్యంలో తాను చేసిన కార్యక్రమాల పేపర్ క్లిప్స్ తో ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా సొంత పనులను సైతం పక్కనపెట్టి పార్టీయే కన్నతల్లి అనుకొని కాంగ్రెస్ పార్టీ కోసం సేవా కార్యక్రమాలు చేశాను, ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కేసులు పెట్టిన భయపడకుండా పార్టీ కోసం ఎన్నో కేసులలో బైండ్ ఓవర్ అయ్యానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సీఎం దృష్టికి, పిసిసి దృష్టికి, మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి నీకు నామినేటెడ్ పదవి తప్పకుండా ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, ఎన్టీఆర్ నగర్ గ్రామ అధ్యక్షులు ఈర్ల రాజేందర్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సౌరం ప్రభాకర్, సౌరం మాణిక్యం, సౌరం అభిలాష్,కొగిల సుధాకర్, బాలాజీనగర్ గ్రామ అధ్యక్షులు కడెం కుమార్, ఎస్ ఆర్ నగర్ గ్రామ అధ్యక్షులు మాచర్ల స్టాలిన్, పత్రి రాజేష్, కల్నాయక్, గుగులోతు దస్రు నాయక్, వడ్లకొండ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

# ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



భీమదేవరపల్లి, మార్చి 02(మేజర్ న్యూస్ సూర్య):రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో ఎస్ఐ సాయిబాబు ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోయినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా, వాహన అనుమతి పత్రాలు, లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సాయిబాబు హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది శంకర్, శోభన్ బాబు, రవి పాల్గొన్నారు.